క్లుప్తంగా

గుంతల పూడ్చివేత

మర్పల్లి: వర్షాలకు మట్టి కొట్టుకు పోయి ఏర్పడ్డ గుంతలను మండల కాంగ్రెస్ నాయకులు సొంత డబ్బులు వెచ్చించి గురువారం పూడ్చివేయించారు. వివరాలు ఇలా ఉన్నాయి..మండల కేంద్రంలోని సాయిబాబా మందిరం సమీపంలోని కల్వర్టుపై ఏర్పడిన గుంతలతో వాహనాల రాకపోకలకు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీంతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మల సురేశ్, పట్లూర్ ఎంపీటీసీ స్వప్న సురేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, సీనియర్ నాయకులు నాగేశ్, తుమ్మల పల్లి సాయిలు స్పందించి మొరం పోయించి జేసీబీతో చదును చేయించారు. మర్పల్లి నుంచి బుదేర వరకు పూర్తి స్థాయిలో రోడ్డు మరమ్మతుల కోసం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ దృష్టికి తీసుకుపోయి నిధులు కేటాయించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పంచలింగాల సురేశ్, దివాకర్, ఉప్పరి నాగేశ్, గణేశ్, శేఖర్, ఖయూం, వెంకట్‌రామ్ రెడ్డి, ప్రశాంత్, జనార్దన్ రెడ్డి, విజయ్, నర్సాపూర్ పెద్ద తండా మాజీ సర్పంచ్ ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి పరామర్శ

తాండూరు రూరల్: జినుగుర్తి మోడల్ స్కూల్ విద్యార్థి సుశాంత్ గురువారం బషీరాబాద్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గాయాలపాలయ్యాడు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ శ్రీదేవి పరామర్శించారు. వివరాలు ఇలా ఉన్నాయి..పాఠశాలలో జరిగిన క్రీడా పోటీల్లో పాల్గొని ఓ చెట్టుకింద కూర్చున్నాడు. ప్రమాదవశాత్తు చెట్టుకొమ్మ విరిగి సుశాంత్ తలకు తగిలింది. దీంతో తీవ్రగాయాలపాలైన అతనిని ప్రాథమికంగా చికిత్స అందజేశారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని మెహదిపట్నం సమీపంలోని అల్విన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఎమ్మార్పీఎస్ కోట్‌పల్లి ఇంచార్జి భరత్‌కుమార్



తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న భరత్‌కుమార్, తదితరులు

బంట్వారం: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ కోట్‌పల్లి ఇంచార్జి భరత్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన పింఛన్‌దారులతో కలిసి కోట్‌పల్లి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. దివ్యాంగులకు రూ.6 వేలు, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ.4 వేలు పెంచుతామన్నా హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. లేనిచో రానున్న కాలంలో కాంగ్రెస్‌పై తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు.

ప్రమాదకరంగా బీటీ రోడ్డు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



గుంతల్లో చేరిన వర్షపు నీరు

దోమ: వర్షాల దాటికి బీటీ రోడ్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. గుంతలుగా ఏర్పడి అందులో వర్షపు నీరు చేరుతున్నాయి. పాడైన రోడ్లకు కనీస మరమ్మతులు కూడా చేయించడం లేదని స్థానికులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమ మండల పరిధిలోని పాలేపల్లి నుంచి ఐనాపూర్ మీదుగా మల్లేపల్లి, దాదాపూర్ వరకు బీటీ రోడ్డు అధ్వానంగా మారింది. పెద్ద, పెద్ద గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ఈ విషయాన్ని పట్టించుకునే అధికారులు కరువయ్యారు. సంబంధిత అధికారులు గుంతలను పూడ్చే ప్రయత్నం కూడా చేయించడంలేదని ప్రజలు, వాహనదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతల రోడ్డుపై ప్రయాణం ఎలా చేయాలని ప్రశ్నిస్తున్నారు? ఏదైనా ప్రమాదం సంభవిస్తే తప్పా స్పందించారా? అని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుంతలను పూడ్చి వేయించాలని కోరుతున్నారు.

ముందు జాగ్రత్తే మేలు

మంచాల: వరి పంటకు తెగులు సోకకుండా రైతులు తగిన జాగ్రతలు తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వర్ణలత దేవి అన్నారు. మంచాల, లింగంపల్లిలో వరి పొలాలను పరిశీలించి మాట్లాడారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీశ్‌రావు

అనంతగిరి: ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గురువారం వికారాబాద్‌లోని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లోని రూ.8,300 కోట్లను విడుదల చేయాలన్నారు. దీంతో వివిధ కళాశాలలో చదువుతున్న పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు మేలు కలుగుతుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎంతోమంది ఉన్నతవిద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పట్టించుకొని విద్యారంగంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి నిరుపించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శితేజ, వైస్ ప్రెసిడెంట్ నరేశ్, సచిన్, జాయింట్ సెక్రెటరీ సాయి, శరత్, శివ, సాయిచరణ్, మధు, శ్రీకాంత్, మంజునాథ్, నందురెడ్డి, జశ్వంత్, రమేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



బంట్వారం: వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు



ధారూరు: పీహెచ్‌సీలో దంత పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సుధా

బంట్వారం: స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ మెగా హెల్త్ క్యాంప్‌నకు విశేష స్పందన వచ్చింది. గురువారం కోట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 150 మందికి పైగా పరీక్షలు చేయించున్నారు. వికారాబాద్ జిల్లా ఆస్పత్రి స్పెషలిస్టు డాక్టర్ సౌమ్య (ఎండీ), కోట్‌పల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ మేఘన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ శిబిరంలో సీహెచ్‌ఓ ఖయూం, ఎంఎల్‌హెచ్‌పీ శ్రావణి, ఫార్మాసిస్టు రాజేశ్వర్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు అంజలి, అపర్ణ, నర్సమ్మ, ప్రభావతి ఆశావర్కర్లు పాల్గొన్నారు.

దంత వైద్య శిబిరంలో పరీక్షలు

ధారూరు: ధారూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా దంతవైద్య శిబిరం నిర్వహించి వివిధ రకాల పరీక్షలు చేశారు. డెంటల్ డాక్టర్ సుధా 102 మంది రోగులకు, విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. గర్భిణులను సైతం పరీక్షించారు. క్షయ, రక్తం, ఎన్‌సీడీ పరీక్షలు కూడా చేశారు. ఈ శిబిరంలో స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ శాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు న్యాయం చేయాలని వినతి



ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కొర్విచెడ్‌గని గ్రామస్తులు

బషీరాబాద్: రిజర్వేషన్ల ప్రకారం బీసీలకు న్యాయం చేయాలని కొర్విచెడ్ గని గ్రామస్తులు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గురువారం ఎమ్మెల్యేను హైదరాబాద్‌లో కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్‌రావు మాట్లాడారు. గ్రామంలో 65 శాతం బీసీలు, 35 శాతం ఎస్టీ ఓటర్లు ఉన్నారన్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో ఆరువార్డుల్లో ఎస్టీలకు, సర్పంచ్ సీటు కూడా ఆ వర్గానికే కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. 9, 10లో ఒక్క ఎస్టీ లేకున్నా ఆ సీట్లు కూడా ఎస్టీ వర్గానికే కేటాయించడం బాధాకరమన్నారు. ఈ విషయంలో అధికారుల తప్పిదం వల్లే తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికల్లోనైనా బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంబణ్ణ, మైసప్ప, బసప్ప, రాములు, తిరుపతి, అంబాదాస్, దుర్గప్ప, పూజ రాములు, చిన్న అంబణ్ణ, తుల్జారామ్, శ్రీనివాస్, తుకారామ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



దుద్యాల్‌లో సబ్సిడీ వేరు శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

కొడంగల్ ఏఎంసీ వైస్ చైర్మన్ వేణుగోపాల్

దుద్యాల్: రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద సబ్సిడీ వేరు శనగా విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతు సంక్షేమం కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్సే అని అన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడుతూ..నేషనల్ మిషన్ అండ్ ఎడిబుల్ ఆయిల్ సీడ్ పథకం కింద పంపిణీ చేశారన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో భావన, నాయకులు శ్రీశైలం గౌడ్, ఖాజా, నరేశ్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

మొయినాబాద్ రూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలు దరిచేరవని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీరాంనగర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బాకారం జిల్లా పరిషత్ పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు కలిసి మండల కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చిమొక్కలు తొలగించి, గుంతలు పూడ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతోనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ విద్యనభ్యసిస్తారన్నారు. పరిసరాలను ఎప్పటికప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధాని మోదీ దేశంలోని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఓబీసీ కన్వీనర్ ఎల్గని శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి వీడ్కోలు సన్మానం

యాలాల: మండల పరిధిలోని సంగెంకుర్దు ప్రాథమిక పాఠశాలకు చెందిన సతీదేవి ఇటీవల పదోన్నతిపై బదిలీ అయ్యారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హాజరై ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సతీదేవి సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి చేసిన కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పరమేశ్, మాజీ సర్పంచ్ హన్మంతు, శ్రీలత, అంజిలయ్య, మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య, ఎస్ఎంసీ చైర్మన్ నవిత తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగా సమస్యలపై పోరాటం

మండల ఏబీవీపీ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ

కుల్కచర్ల: విద్యారంగా సమస్యలపై ఏబీవీపీ నిరంతర పోరాటం చేస్తుందని పరిగి నగర కన్వీనర్ గణేశ్ నాయక్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలంటే విద్యార్థి దశ నుంచే సాధ్యమన్నారు. సామాజిక, విద్యారంగా సమస్యల పరిష్కారానికి విద్యార్థులను సంఘటిత శక్తిగా తీర్చిదిద్దాలన్నారు. కుల్కచర్ల మండల నూతన ఏబీవీపీ అధ్యక్షుడిగా హన్మంతు, ఉపాధ్యక్షుడిగా మహేశ్, సంయుక్తకార్యదర్శిగా గౌతమ్, మారుతి, మహిళా కన్వీనర్‌గా సింధు, కళామంచ్‌కు అంకిత, సోషల్ మీడియాకు భరత్, ఖేల్‌కు అరవింద, ఎఫ్ఎస్‌డీకి భరత్‌కుమార్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్‌గా వినయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముకుంద, పాల్గొన్నారు.

పరామర్శ

షాబాద్: వరల్డ్ ఉమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ అధ్యక్షుడు జాకీర్ షరీఫ్ సతీమణి మెహ్రాజ్ ఉన్నీస గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు పోతుగల్‌లో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీం భరత్, మహబూబ్‌నగర్ జైలు సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నర్సింలు ఉన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యేలు తదితరులు

నవాబుపేట: చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కాలె యాదయ్య గురువారం ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటూ తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, నవాబుపేట మండల నాయకులు చిట్టెపు మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, ఎక్‌బాల్, బల్వంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త సుజాత

చేవెళ్ల: రైతులు నాణ్యమైన విత్తనాలు వేసి అధిక దిగుబడులు సాధించాలనే ఆలోచనతో వారిని ప్రోత్సహిస్తున్నట్లు రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.సుజాత అన్నారు. మండలంలోని కుమ్మెర, రావులపల్లి గ్రామాల్లో గురువారం వ్యవసాయ అధికారులతో కలిసి రైతులు వేసిన వరి, కంది, జొన్న పంటల క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతుల పంటలను పరిశీలించి మాట్లాడారు. క్యూస్ఈవీ కార్యక్రమంలో రైతులకు జూన్ నెలలో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కంది, జొన్న, వరి విత్తనాలను అందించినట్లు తెలిపారు. ఆ విత్తనాలు వేసిన రైతుల పంట పొలాలను క్షేత్రస్థాయిలో ఎలా ఉన్నాయని తెలుసుకునేందుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. ఆయా గ్రామాల్లో రైతులు వేసిన పంటలు బాగున్నాయని, మంచి దిగుబడులు వచ్చేలా ఉన్నాయని వెల్లడించారు. రైతులు సరైన వ్యవసాయ పద్ధతులు పాటించి మంచి దిగుబడులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ బాలకోటేశ్వర్‌రావు, రైతులు వీరేశం, నరేందర్ తదతరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



కుల్కచర్ల: లబ్ధిదారుడికి సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న నాయకులు



దుద్యాల్: చెక్కు అందజేస్తున్న నాయకులు

మండల ప్రధాన కార్యదర్శి అనంతయ్య

దుద్యాల్: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బడుసు అనంతయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆలేడ్ గ్రామానికి చెందిన గడ్డమీది రాజుకు రూ. లక్ష, గొల్ల మల్లేశ్‌కు రూ.50వేలు, గడ్డమీది పద్మమ్మకు రూ.30వేలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేదలు అనారోగ్యానికి గురైనప్పుడు కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స నిమిత్తం ప్రభుత్వం సాయం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, నర్సిములు గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: సీఎం సహాయనిధి పేదల పెన్నిధి అని చౌడాపూర్ కాంగ్రెస్ మండల నాయకులు శేఖర్, రాజునాయక్, వాల్యానాయక్ పేర్కొన్నారు. చాకల్‌పల్లి గ్రామంలో నీర్సబ్ తండాకు చెందిన బెనిక్యానాయక్‌కు ప్రైవేట్‌లో చికిత్స తీసుకున్నారు. గురువారం లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో లేని చికిత్సలకు ప్రైవేట్‌లో చేయించుకునేందుకు ఈ నిధి మంజూరు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకటయ్య, నార్యనాయక్, రాములు, చంద్రశేఖర్, విజయ్, హర్యనాయక్, రఘు తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిల భద్రతే ముఖ్యం

ఎస్ఐ మీనాక్షి



అవగాహన కల్పిస్తున్న మీనాక్షి తదితరులు

అనంతగిరి: అమ్మాయిల భద్రతే ముఖ్యమని ఎస్ఐ మీనాక్షి పేర్కొన్నారు. గురువారం వికారాబాద్‌లోని సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాలలో అమ్మాయిలకు షీటీంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. విద్యార్థినులు బాగా చదువుకుని తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఈ విషయాన్ని గ్రామాల్లో మీ చుట్టూ పక్కల ప్రజలకు సైతం చేరవేయాలన్నారు. అవసరమైతే వారికి కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఏదైన ఆపద వస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ప్రధాన చౌరస్తాల్లో, బస్టాండ్, రైల్వే స్టేషన్, ఇతర బహిరంగ ప్రదేశాల్లో షీటీం ప్రత్యేక నిఘా పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం ఇంచార్జి బుచేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి, కళాబృందం ఇంచార్జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గురువులకు ప్రథమ స్థానం



మోమిన్‌పేట: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీడీఓ విజయలక్ష్మి తదితరులు

ఎంపీడీఓ విజయలక్ష్మి

మోమిన్‌పేట: సమాజంలో గురువులకు ప్రథమ స్థానమని ఎంపీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 16మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఆమె శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉన్నత విలువలతో నడుచుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ప్రతి గురువుపై ఉంటుందన్నారు. పిల్లల భవిష్యత్ ప్రతి ఉపాధ్యాయుడి చేతుల్లో ఉంటుదని చెప్పారు. విద్యతో పాటు మంచి సంస్కారాన్ని నేర్పించే గుణం ఒక్క గురువుకే సొంతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది



బంట్వారంలో సన్మానం

బంట్వారం: ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని ఎంపీడీఓ రాములు అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బంట్వారం మానవ వనరుల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎంపీడీఓ రామకృష్ణ



కామునిపల్లిలో స్వచ్ఛతసేవలో ఎంపీడీఓ రామకృష్ణ తదితరులు

కుల్కచర్ల: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కుల్కచర్ల ఎంపీడీఓ రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం కామునిపల్లి గ్రామంలో 'స్వచ్ఛతేసేవ' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగాను, సామూహికంగాను పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమీప ఇళ్ల పక్కకు చెత్త, చెదారాన్ని వేయొదన్నారు. అంతేకాకుండా ఇళ్లముందు మురుగు చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మోర వెంకటయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యా బోధన చేయాలి

కాంప్లెక్స్ జీహెచ్ఎం నర్సిములు



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న జీహెచ్ఎం నర్సిములు

కొడంగల్ రూరల్: ఉపాధ్యాయులు మెరుగైన విద్యా బోధన చేయాలని కాంప్లెక్స్ జీహెచ్ఎం నర్సిములు పేర్కొన్నారు. మండలంలోని పెద్దనందిగామ, హుస్సేన్‌పూర్ తదితర ప్రాథమిక పాఠశాలలను గురువారం జెడ్పీహెచ్ఎస్ హస్నాబాద్ కాంప్లెక్స్ జీహెచ్ఎం నర్సిములు పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు. చదవడం, రాయడం తదితర విషయాల్లో ముందుండాలన్నారు. విద్యార్థుల హాజరు శాతంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా బోధన జరుగుతుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు రాజారత్నం, క్రాంతికుమార్, సీఆర్పీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అన్వేష్, చంద్రశేఖర్, సంధ్య పాల్గొన్నారు.